ఆదివాసీ అమరుడు కీర్తి శే:చేనేని భీమయ్య 36 వర్ధంతి ఉద్యమ వీరుడికి ఘన నివాళులు

కాసిపేట ఏప్రిల్ 24 (వుదయం విలేకరి): అడవి బిడ్డల న్యాయమైన అటవీ హక్కుల కోసం తన ప్రాణాన్ని సైతం త్యాగం చేసిన గిరిజన పోరాట యోధుడు భీమన్న సంస్మరణ దినాన్ని ప్రతి సంవత్సరం మండల నాయకపోడ్ సేవా సంఘం ఘనంగా నిర్వహిస్తూనే ఉంది. గత సంవత్సరం గ్రామంలో భీమన్న శిలా విగ్రహాన్ని ఏర్పాటు చేసి. భీమన్న సంస్మరణ దినోత్సవాన్ని నాయక్ పోడు గిరిజనులే కాకుండా అన్ని వర్గాల గిరిజనులు,బహుజనులు అంతా కూడా ఐకమత్యంతో పాల్గొని అతడి త్యాగాన్ని గుర్తు చేస్తూ పోరాట చరిత్ర ను కొనియాడారు బుధవారం ఆదివాసీ అమరుడు కీర్తి శే .చేనేని భీమయ్య 36 వర్ధంతి సందర్భంగా ఆదివాసీ నాయకపోడ్ సేవా సంఘం కాసిపేట మండల కమిటీ అధ్వర్యంలో మద్దిమడ గ్రామంలో బుధవారం భీమయ్య విగ్రహం వద్ద ఆదివాసీ నాయకపోడ్ కులస్తుల సాంప్రదాయం ప్రకారం మొదటగా వారియొక్క కుటుంబ సభ్యుల ఇంటి నుండి పూజ సామగ్రిని తీసుకొని తెప్పటిగుళ్లు పిల్లనా గ్రోవిలతో ఊరేగింపు గా వెళ్లి, పూజలు నిర్వహించి, జెండా ఆవిష్కరణ చేసి, నివాళులు అర్పించారు చేనేని భీమయ్య కు, సామాజిక చైతన్య వేదిక సభ్యులు బోగే పోచన్న మొదలగు వారు వారి యొక్క సందేశం లో, ప్రభుత్వం మొదట వర్ధంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించేది అని కానీ దాన్ని కాలక్రమంలో గత ప్రభుత్వాలు నిలిపివేయడం జరిగింది అని కాబట్టి సభ వేదిక గా ఆదివాసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ, ఏదైతే తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంద్రవెల్లి అమరుల వేదిక నుండి ప్రకటన చేశారో, ఉద్యమంలో అమరులైన కుటుంబాలను ప్రభుత్వం గుర్తించి ఉద్యమంలో గాయాలైన కుటుంబాల కు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించి ఆర్థికంగా ఆదుకోవాలని సభావేదిక గా ఆదివాసీ సంఘాల నాయకులు తీర్మాణం చేశారు ఈ కార్యక్రమం లో ఎంపీపీ రొడ్డ లక్ష్మి రమేష్ స్తానిక తాజా మాజీ సర్పంచ్ ఆడ జంగు ఆదివాసీ ఆదివాసీ నాయకపోడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ముల భాపన్న జాయింట్ సెక్రటరీ తట్ల భీమ్ రావ్ ఆదివాసీ నాయకపోడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంది రాజన్న మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పెద్ది భార్గవ్ , కాసిపేట మండల అధ్యక్షులు బద్ది శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి మెండ్రపు రాజన్న , ఉపాధ్యక్షులు భీమిని మహేందర్ కార్యదర్శి మంగ శ్రీకాంత్ ,రెడ్డి లక్ష్మణ్ , ఉద్యోగ సంఘం నాయకులు రొడ్డ గోపాల్ ,బద్ది లక్ష్మణ్ భైర్నేని భీమయ్య , నాయిడి మల్లేష్ , తుడుందెబ్బ నాయకులు కనక రాజు , సంద్రా భూమయ్య , ఆత్రం జంగు తదితరులు పాల్గొన్నారు.

పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన వైఎస్ఆర్

యాదాద్రి భువనగిరి / ఏప్రిల్ వుదయం ప్రతినిధి : మోటకొండూర్ మండలం లోని చాడ గ్రామనికి చెందిన మల్గా మహేష్, కాటపల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పచ్చిమాట్ల శివరాజ్ గౌడ్, అమ్మనబోల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లమస విశ్వనాథం కుమారిని వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మోటకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్లంల సంజీవ రెడ్డి. ఈ కార్యక్రమంలో అమ్మనబోల్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు శీలా బాలక్రిష్ణ బీసా నరహరి, యూత్ కాంగ్రెస్ నాయకులు సిగనబోయిన ప్రవీణ్ క్యాసాగాళ్ల చందు, మదరబోయిన నరేష్, బండ్రు క్రాంతి, యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా కోఆర్డినేటర్ ఏకు సంతోష్ రెడ్డి, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

ఏనుగు దాడి బాధిత కుటుంబాలకు పరిహారం అందజేత

- అటవీ డివిజన్ అధికారి అప్పలకొండ

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా,ఏప్రిల్ 24,(వుదయం ప్రతినిధి) : కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఇటీవల జిల్లాలో ఏనుగు దాడికి గురై మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులకు 10 లక్షల రూపాయల చొప్పున పరిహారం అందజేయడం జరిగిందని అటవీ డివిజన్ అధికారి అప్పలకొండ తెలిపారు. బుధవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల అటవీ డివిజనల్ అధికారి కార్యాలయంలో పరిహారం అందజేశారు. ఈ సందర్భంగా అటవీ డివిజన్ అధికారి మాట్లాడుతూ ఇటీవల జిల్లాలోని పెంచికల్ పేట మండలంలోని బూరేపల్లికి చెందిన అల్లూరి శంకర్, కొండపల్లికి చెందిన కోరే పోషన్న లు ఏనుగు దాడిలో మృతి చెందారని, ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుండి పరిహారం అందించడం జరిగిందని తెలిపారు. వన్యప్రాణులతో పాటు మానవ జీవితాల సంరక్షణ బాధ్యతగా తీసుకోవాలని, ఏనుగుల ఆవాసాలు గుర్తించి జనావాసాలలోకి రాకుండా రక్షణ చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఏనుగులు అటవీ ప్రాంతాలలోనే ఉండే విధంగా త్రాగునీరు, ఆహారం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా అడవిలో ఆక్రమణకు గురి అయిన అటవీ భూ ప్రాంతాన్ని స్వాధీనపర్చుకొని, వన్యప్రాణులకు ఆహారం అందించే విధంగా పండ్ల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఏనుగులు జనావాసాలలోకి వచ్చినప్పుడు తీసుకోవలసిన చర్యలు, పాటించవలసిన జాగ్రత్తలు, ప్రవర్తనా తీరుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అటవీ సమీప గ్రామాలలో అవాంఛనీయ ఘటనలు జరుగకుండా తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అటవీశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అటవీ ప్రాంతాలలో వన్యప్రాణుల రక్షణలో భాగంగా భద్రతా వాహనాలు, డ్రోన్‌లు, నైట్‌విజన్ పరికరాల ద్వారా వన్యప్రాణుల కదలికలను గుర్తించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్, పెంచికల్ పేట, కర్జెల్లి అటవీ రేంజ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అత్యాచార కేసులో నిందితుడికి జైలు శిక్ష జరిమానా

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా,ఏప్రిల్24,(వుదయం ప్రతినిధి) : అత్యాచార కేసులో నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష ఐదు వేల రూపాయల జరిమానా విధిస్తూ ఆసిఫాబాద్ జిల్లా సెషన్ కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి ఎంవి రమేష్ బుధవారం రోజున తీర్పు ఇచ్చారని ఆసిఫాబాద్ డిఎస్పీ సదయ్య తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఆసిఫాబాద్ జిల్లా బాబాపూర్ గ్రామానికి చెందిన చంద్రి మౌనిక శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ ఆసిఫాబాద్ లో బైపిసి సెకండియర్ చదువుతుంది. ఆమెను తుంపెల్లి గ్రామానికి చెందిన పోలవేణి సాయి మాయ మాటలు చెప్పి మభ్యపెట్టి ఫిబ్రవరి 2019లో నాడు కిడ్నాప్ చేసి శారీరకంగా లోబరుచుకున్నాడని పేర్కొన్నారు. అంతకుముందు కూడా మౌనికను వివాహం చేసుకుంటానని చెప్పి ఆమెను అనేకసార్లు శారీరకంగా లోపరుచుకున్నాడు. మౌనిక తండ్రి చంద్రి దామోదర్ ని కులం పేరుతో దూషించాడని పేర్కొన్నారు. ఫిబ్రవరి 3 2019 నాడు చంద్రి దామోదర్ ఆసిఫాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి ఐవోలు దయానంద్ రావు, డిఎస్పి సత్యనారాయణ నిందితుడు పొలవేణి సాయిని అరెస్ట్ చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా పి పి జి వి ఎస్ ప్రసాద్ సాక్షులను విచారించగా నేరం చేసినట్టు రుజువు కావడంతో నిందితుడు పొలవేణి సాయి కి 20 సంవత్సరాల జైలు శిక్ష రూ 5000 చొప్పున జరిమాన విధించడం జరిగిందని తెలిపారు. కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన ప్రస్తుత ఆసిఫాబాద్ డిఎస్పి సదయ్య ,టౌన్ సిఐ సతీష్ , కోర్టు ఆసిఫాబాద్ డివిజన్ లైజనింగ్ ఆఫీసర్ రామ్ సింగ్ కోర్ట్ సిబ్బందిని జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ అభినందించారు.

స్టేట్ 3వ ర్యాంక్ సాధించిన సాధ్విక్

బెల్లంపల్లి, ఎప్రిల్24 (వుదయం ప్రతినిధి): తాండూర్ మండలంలోని కాసిపేట గ్రామానికి చెందిన గొర్లపల్లి వెంకటేష్,రాజ్యలక్ష్మి దంపతుల కుమారుడు గొర్లపల్లి సాధ్విక్. హైదరాబాద్‌లోని గౌలిదొడ్డిలో బైపిసి గ్రూప్ తీసుకున్నాడు.ఇంటర్ మొదటి సంవత్సరంలో 440/436 మార్కులు సాధించి స్టేట్ 3వ ర్యాంక్ సాధించాడు.సాధ్విక్ ను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రచారంలో దూసుకుపోతున్న వచన పాటిల్..!

సంగారెడ్డి జిల్లా వుదయం దినపత్రిక (ఏప్రిల్ 24) జహీరాబాద్ పట్టణ పురపాలక సంఘ పరిధిలో గల జహీరాబాద్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బిబి పాటిల్ గెలుపు కోసం జహీరాబాద్ బిజెపి పట్టణ అధ్యక్షుల సూచన మేరకు బుధవారం నిర్వహించిన నాగులుకట్ట బసవేశ్వర విధి గడపగడపకు భారతదేశ ప్రధానమంత్రి సంక్షేమ పథకాలు చేసిన అభివృద్ధి పను ప్రజలకు వివాహరిస్తూ వచన పాటిల్ ప్రచారం నిర్వహించారు, వచన పాటిల్ జైశ్రీరామ్ నినాదంతో వారు మాట్లాడుతూ మన భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రి కావాలంటే జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బిబిపాటిల్ మూడోసారి ముచ్చటగా బిబి పాటిల్ ఎంపీగా గెలిపించి నరేంద్ర మోడీకి బహుమతిగా ఇవ్వాలని గడపగడపకు ప్రచారం నిర్వహించారు ప్రచార కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మఠం విశ్వనాథ స్వామి, బిజెపి నాయకులు సిద్దాపురం అరుణ్ కుమార్, కాటా అశోక్ కుమార్, గోడికే అనిల్ కుమార్,కృష్ణారెడ్డి, అనిత స్వామి, బిజెపి నాయకులు మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు

నేడు గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర భాయి పటేల్ రాక

- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ రెడ్డి

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 24(వుదయం ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ నామినేషన్ కి, విజయ సంకల్ప ర్యాలీకి గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర భాయ్ పటేల్ గురువారం నాడు జిల్లా కేంద్రానికి వస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ రెడ్డి తెలిపారు బుధవారం నాడు జిల్లా కేంద్రంలో బిజెపి పార్టీ ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ నామినేషకి విజయ సంకల్ప ర్యాలీ కి గుజరాత్ ముఖ్య మంత్రి భూపేంద్ర భాయి పటేల్ వస్తున్నారని, పెద ఎత్తున కార్యకర్తలు నామినేషకి ర్యాలీలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలు 66 హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు పరచడంలోపూర్తిగా విఫలమైంది. డిసెంబర్ 9న, రైతు ఋణమాఫీ కచ్చితంగా చేస్తానంటూ దేవువపై ప్రదకాలు ప్రగల్బాలు పలికిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆగస్టు 15న ఖచ్చితంగా రుణమాఫీ చేస్తానంటూ దేవుళ్ళపై ప్రమాణాలు చేయడం ఎన్నికల స్టంట్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 4 నెలల్లోనే పంటలు ఎండిపోయి కరెంటు కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటు న్నారన్నారు. గారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసి అదికారంలోకి వచ్చిన కొంగ్రెస్ పార్టీ మల్లి పార్లమెంట్ ఎన్నికలతో రాహుల్ గాంధీని ప్రధానిని చేస్తేనే హామీలు అమలు చేస్తామంటూ ముడిపెడుతూ మరోసారి మభ్యపెడుతున్నారని అన్నారు.

దేశంలో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి, భారతదేశం సమగ్రత, సమైక్యతను కాపాడుతూ, అభివృద్ధి పేదల సంక్షేమమే చేయంగా వికాస్ భారత్ లక్ష్యంగా పది ఏళ్ల మోదీ పాలన సాగిందన్నారు. వికాస్ భరత్ కోసం మోదీ పాట్లు పడితే, విభజన భారతకోసం కాంగ్రెస్ కుట్రలు, కుతంత్రాలు చేస్తోందన్నారు నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ ను లక్ష్య మెజార్టీతో గెలిపించాలని అన్నారు నాగర్ కర్నూల్ గెలుపు ను మోడీకి గిఫ్ట్ గా ఇవ్వాలని అన్నారు.పార్లమెంట్ కన్వీనర్ రామకృష్ణా రెడ్డి గా, కడమోర్చా రావు ఉపాధ్యక్యాలు జలాల్ శివుడు, యికిరెడ్డి సుధాకరరెడ్డి, ఎలిమే రాము , భూషన్న, యన్యంచి, బుచ్చిరెడ్డి, లోకివారెడ్డి బాబుసాగర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో ఘనంగా భగవాన్ సత్య సాయి బాబా ఆరాధన ఆరాధనోత్సవం....

- రోగులకు ప్రయాణికులకు అన్నప్రసాద పంపిణీ చేసిన శాసనసభ్యులు - డాక్టర్ కుచుకుళ్ళ రాజేష్ రెడ్డి.

- 4వేల 500 మందికి అన్నప్రసాద పంపిణీ

నాగర్ కర్నూల్, జిల్లా కేంద్రంలో నాగర్ కర్నూల్ సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి ఆరాధన దినోత్సవాన్ని బుధవారం నాడు వైభవంగా నిర్వహించినట్లు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హాకిం విశ్వప్రసాద్ తెలిపారు.ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ట్యాంక్ బండ్ సమీపంలో గల సత్యసాయిబాబా మందిరంలో తెల్లవారుజామున ప్రత్యేకంగా ఓంకారం, సుప్రభాత సేవ,స్వామి వారికి సామూహికంగా పంచామృత అభిషేకాలు సాయిభక్తులచే నిర్వహించినట్లు ఆయన తెలిపారు.సాయిఆరాధన దినోత్సవ సందర్భంగా నాగర్ కర్నూలు శ్రీసాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్, సత్యసాయి సేవా సంస్థ వారిచే ప్రత్యేకంగా నారాయణ సేవ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి ఆవరణలో నిర్వహించిన అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని నాగర్ కర్నూలు శాసనసభ్యులు డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి బాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.సత్యసాయి సేవా సంస్థల ద్వారా ప్రజల సేవార్తమై విశేషంగా సామాజిక,ఆధ్యాత్మిక,ఉపాధి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందనిఅన్నారు .అందులో వేసవికాలంలో ప్రయాణికులకు దాహార్తి తీర్చుటకు బస్టాండ్ లో చలివేంద్రాలు,గత ఏడు సంవత్సరాలుగా జిల్లా ఆసుపత్రిలో రోగి సహాయకులకు మధ్యాహ్నం సత్యసాయి అన్నదానం చేయడం గొప్ప సేవా కార్యక్రమమని, నిర్వహిస్తున్న సత్యసాయి సేవా సంస్థ వారిని ఆయన అభినందించారు.ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటుచేసిన అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని డిపో మేనేజర్ టి.దేవరాజ్ అన్నప్రసాద పంపిణీ ప్రారంభించారు.సాయి ప్రశాంతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు హకీమ్ మురళి మాట్లాడుతూ భగవాన్ సత్యసాయిబాబా అనుగ్రహంతో ఈ ప్రాంతంలో రోగుల అన్నప్రసాద పంపిణీ పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టామని,ఈ ప్రాంతంలో నిరుద్యోగయువతీ యువకులకు ఉపాధి నిమిత్తం ప్రత్యేక టైలరింగ్ శిక్షణలు పెంచుతామని, వేసవి సెలవుల దృష్ట్యా విద్యను పెంచుటకు విద్యార్థులకు కంప్యూటర్ ఆంగ్ల విద్య విద్యలో నైపుణ్య శిక్షణలు,ఆర్ట్, పెయింటింగ్ లలో శిక్షణ అందించుటకు దృష్టి సారిస్తామని అన్నారు. జిల్లా ఆస్పత్రి ఆర్టీసీ బస్టాండ్ లో మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు 4500 మందికి అన్న ప్రసాద పంపిణీ చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కన్వీనర్ ఎలిమే ఈశ్వరయ్య, బాలకృష్ణ,సత్యనారాయణ, బిళ్ళకంటి రవికుమార్, బాలరాజు,శ్రీను, ప్రసాద్, లక్ష్మణ్,శారద,సునీత, మాధవి,సాయిప్రకాష్, యువజన కన్వీనర్లు,భజనమండలి కన్వీనర్లు,మహిళా కన్వీనర్లు,నాగర్ కర్నూల్ పట్టణంలోని తొమ్మిది జోన్ ల సాయి భక్తులు, వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్న సాయి భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తనని గెలిపిస్తే ప్రజకు అండగా ఉంటా పోరాడుతా

- బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 24(వుదయం ప్రతినిధి): ఎంపీ అభ్యర్థిగా తనను గెలిపిస్తే బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనారిటీ దళిత సమాజానికి అండగా ఉంటానని మాజీ మంత్రి, పెద్దపల్లి ఎంపీ టిఆర్ఎస్ అభ్యర్థి అన్నారు. బుధవారం మహాదేవపూర్ మండలకేంద్రంలో పుట్ట మధు ఆధ్వర్యంలో లోక్ సభ ఎన్నికల ప్రచారం నిర్వహించరు దానిలో భాగంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ స్థానికులు కానీ వెంకటస్వామి ఎస్సీ అన్నతో మట్టి కొట్టి మూడోతరం నాయకుడు పోటీలో ఉన్నాడని, 28 సంవత్సరాలు కార్మికుడిగా పనిచేసిన నేను ఈ షక్షాన పోరాడుతానన్నారు. అన్నా అంటే నేనున్నానంటూ ..., పెట్టుబడి ఇచ్చిన నాయకుడు కేసీఆర్ అని గుర్తు చేశారు. మీ సమస్యల కోసం పని చేసే నన్ను ఆదరించాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు ఓట్లేస్తే పథకాలను అమలు చేయకుండా మోసం చేసిందని విమర్శించారు. పథకాల గురించి అడుగుతే బెదిరిస్తున్నారన్నారు. పల్లె ప్రగతితో స్మశానవాటికలు, రైతు వేదికలు, వనాలను, హరితహారం ఏర్పాటుచేసి గ్రామాలలో కెసిఆర్ అభివృద్ధి చేశారన్నారు. రైతాంగ సమస్యల పట్ల పోరాడి పేదల పక్షాన నిలుస్తానన్నారు. మహాదేవపూర్ మండల కేంద్రంలో పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ అధ్యక్షతన జరిగిన కార్నర్ మీటింగ్లో ఆయన ప్రసంగించారు. ప్రజలు తమ అభ్యర్థించారు. ఎన్నికల సమయంలో సాధ్యం కానీ హామీలను ఇస్తూ ప్రజలను నమ్మించేందుకు దేవుళ్ళపై ప్రమాణాలు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజలు నమ్మించేందుకు పాట్లు పడుకున్నాడని పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ విమర్శించారు. దేవుడిపై ప్రమాణం చేసి సీఎం హామీ ఇవ్వడం ప్రజాస్వామ్యానికే అవమానమని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీవి మొత్తం మోసం పూరిత విధానాలని దుయ్యబట్టారు.

ముఖ్యమంత్రి మాటలను మొబైల్ ద్వారా లవ్డ్ స్పీకర్లో ప్రజలకు వినిపించారు. రైతు బాగుండాలని కరెంటు, నీళు ప్రస్తుత కాంగ్రెస్ పాలనను గత బిఆర్ఎస్ ప్రభుత్వం పాలనను బేరీజు వేసుకొని పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేయాలని పుట్ట మధు కోరారు. సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస అధ్యక్షత వహించగా, జక్కు రాకేష్,మాజీ సర్పంచ్ శ్రీపతి బాబు సీనియర్ నాయకులు ఆన్కారి ప్రకాష్, వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, పెండ్యాల మనోహర్, కేదారి గీతాబాయి, అన్నమనేని అరుణ, తారా చందు, ఓడేటి స్వప్న, కలికోట దేవేందర్, ఇబ్రహీం, అలీం ఖాన్, సోషల్ మీడియా ఇన్చార్జ్ వెన్నంపల్లి మహేష్, దబ్బెడ రవీందర్, దళిత నాయకులు మెరుగు లక్ష్మణ్, లింగాల రామయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.